

మెదడుకు.. పదును?

# కరెంట్ మీటర్

**1** 2009లో విడుదలైన 'ఎ బ్రాండ్ న్యూ లైఫ్' చిత్రంతో బాలనటిగా మంచిపేరు తెచ్చుకున్న దక్షిణ కొరియా కథానాయిక ఒకరు ఫిబ్రవరి 16న మరణించారు. ఆమె పేరేంటి?

**2** తొలి తరం తెలుగు నటి కృష్ణవేణి ఫిబ్రవరి 16న మరణించారు. మీర్జా పురం జమీందారైన తన భర్తతో కలిసి కీలుగుర్రం, మనదేశం మొద లైన సినిమాలనూ నిర్మించారు. ఏ బ్యానర్‌లో..?

**3** ప్రతిష్ఠాత్మక బ్రిటిష్ అకాడమీ ఫిల్మ్ అవార్డ్స్ (బాఫ్టా) 78వ వేడుక ఇటీవల ముగిసింది. ఇందులో బెస్ట్ మూవీగా ఏ చిత్రం నిలిచింది?

**4** ఓ దేశీయ పానీయం 2024లో బిలియన్ (వందకోట్ల) డాలర్ల బ్రాండ్‌గా ఇటీవల వార్తల్లో నిలిచింది. అది ఏ బ్రాండ్?

**5** భారత్– బ్రిటన్ దేశాల మధ్య వ్యాపార సంబంధాలు బలోపేతం కావడానికి చేసిన సేవలకు ఇటీవల టాటా గ్రూప్ అధ్యక్షుడికి ప్రతిష్ఠాత్మక నైట్‌హుడ్ ప్రకటించారు. ఆయన ఎవరు?

**6** దున్నపోతులు సాధారణంగా 150 సెంటీమీటర్ల ఎత్తు వరకు పెరుగుతాయి. అయితే ఓ దున్న మాత్రం 180 సెంటీమీటర్లకుపైగా (ఆరు అడుగుల కంటే ఎక్కువ) ఎదిగింది. అలా భూమ్మీద ఎత్తయిన దున్నగా గిన్నిస్ రికార్డు సాధించింది. ఇది ఏ దేశానికి చెందింది?

**7** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ 'ఫెలో ఫార్మర్' పురస్కారానికి ఏటా ఉత్తమ రైతులను ఎంపికచేస్తుంది. ఈ ఏడాది దక్షిణ భారతదేశం నుంచి ఒకే ఒక్క రైతు ఈ అవ కాశం దక్కించుకున్నాడు. అతనెవరు?

**8** భారతదేశ రాజ్యాంగ సంస్థల్లో అత్యంత కీలకమైనది ఎన్నికల సంఘం. ఇటీవల కొత్త ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు?

**9** 'ఫ్యూచర్ బ్రాండ్ ఇండెక్స్' 2024లో సాంసంగ్ ప్రపంచంలోనే నంబర్ 1 బ్రాండ్‌గా నిలిచింది. ఈ జాబితాలో ఎన్నో ప్రముఖ విదేశీ బ్రాండ్లను దాటు కుని రెండో స్థానంలో నిలిచిన భార తీయ సంస్థ ఏది?

**10** వన్ డే క్రికెట్‌లో అతి తక్కువ మ్యాచుల్లో 2500 పరుగులు చేసిన ఆటగాడిగా ఎవరు రికార్డు సృష్టిం చాడు. ఈ క్రమంలో అతను ఎవరి రికార్డును బద్దలుకొట్టాడు?




**జవాబులు**

1. కిమ్ సే– రాన్ (24 ఏండ్లు)
2. శోభనాచల పిక్చర్స్
3. పొలిటికల్ థ్రిల్లర్ 'కాంక్లేవ్'
4. మాజా
5. నటరాజన్ చంద్రశేఖరన్
6. థాయ్‌లాండ్ (దీని ముద్దుపేరు కింగ్ కాంగ్)
7. కరీంనగర్ జిల్లా పెద్దకుర్మపల్లికి చెందిన మావురం మల్లికార్జున్ రెడ్డి
8. జ్ఞానేశ్ కుమార్
9. రిలయన్స్
10. శుభ్‌మన్ గిల్ (50 మ్యాచుల్లో), దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు హాషిం ఆమ్లా రికార్డును.